GHMC
hmda
Growing Global
TS-bPASS
MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com

SRI SWAMI ASSOCIATES
ARCHITECTS•ENGINEERS•SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissons, LRS, BRS, Tax Assesments
వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.
GHMC, HMDA, DTCP, TS-bpass - Layout`s, Building Permissions
H.No. 11-5-565, Bhagya Laxmi Towers,
Opp: GHMC Circle Office,
Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

THE క్రైమ్ మిర్రర్®
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
మంగళవారం 24-11-2026 | పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్

- ఏసీబీ తనిఖీల్లో విస్తుపోయే నిజాలు
- మరణించిన రోగుల పేర్లతో బిల్లుల చెల్లింపుల ప్రక్రియ?
- రోగులు డిశార్జి అయిన నెలల తర్వాతా బిల్లులు
- బయటపడిన రూ.5 కోట్ల విలువైన ఇంప్లాంట్ల నిల్వలు
- వారంలో ఒక రోగికి 800 గ్లోవ్స్ వినియోగించినట్లు రికార్డులు
- స్వాధీనం చేసుకోని రూ. 28.13 లక్షల బ్యాంక్ గ్యారెంటీలు
- క్యాంటీన్‌లో గడువు ముగిసిన ఆహార పదార్థాలు



నిమ్స్‌లో అక్రమాలు!

నిమ్స్‌లో అవినీతి, అక్రమాలకు కేరాఫ్ అడ్రస్‌గా మారింది. కొందరు పాలకుల నిర్లక్ష్యం, అధికారుల అవినీతి కలగలిసి నిరుపేదలకు మెరుగైన వైద్యం అందించాల్సిన నిమ్స్ దవాఖాన పాలిట శాపంగా మారింది. అక్కడి పరిపాలనా వ్యవహారాలు, టెండర్లు, వైద్య సామగ్రి కొనుగోళ్లు, రోగుల బిల్లుల చెల్లింపులపై అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. సామాన్య ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించాల్సిన దవాఖానలోనే అక్రమాలకు ఆసారమిచ్చే విధానాలు అమలైనట్లు అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) తనిఖీల్లో వెలుగులోకి రావడం తీవ్ర ఆందోళన కలిగిస్తోంది.

ఈ తనిఖీల్లో అత్యంత కీలకమైన అంశం ఆపరేషన్ థియేటర్లకు సంబంధించినది. ఐదు ఆపరేషన్ థియేటర్లను పరిశీలించిన అధికారులు అకడి పరిస్థితులను చూసి విస్తుపోయారు. సుమారు రూ.5 కోట్ల విలువైన ఇంప్లాంట్లు, ఇతర వైద్య సామగ్రిని సరఫరాదారులు ఆపరేషన్ థియేటర్ల సమీపంలోని అల్మారాలు, సబ్ స్టోర్లలో నిల్వ ఉంచినట్లు గుర్తించారు. నిబంధనల ప్రకారం ఆసుపత్రి ప్రధాన స్టోర్ నుంచి అధికారిక ఇండెంట్ ద్వారా వైద్య సామగ్రిని తీసుకోవాలి. అయితే ఇకడ వైద్యులు, నర్సింగ్ సిబ్బంది నేరుగా సరఫరాదారుల నుంచే ఇంప్లాంట్లను తీసుకుంటున్నట్లు ఏసీబీ తనిఖీల్లో బట్టబయలైంది. ముందస్తు ఇండెంట్ లేకుండానే సామగ్రి వినియోగించి, ఆ తరువాత యుటిలైజేషన్ సర్టిఫికెట్ తయారు చేసి, సరఫరాదారుల ఇన్వాయిస్‌తో కలిపి ప్రధాన స్టోర్‌కు పంపి బిల్లులు ప్రాసెస్ చేస్తున్న విధానం వెలుగులోకి వచ్చింది.


2లో

వృద్ధురాలిపై లైంగికదాడి



హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్): ఫుట్‌పాత్‌పై నడుచుకుంటూ వెళ్తున్న వృద్ధురాలిని లాక్కెళ్లి లైంగికదాడికి పాల్పడిన ఘటన బంజారాహిల్స్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. బంజారాహిల్స్‌లోని బసవతారకం క్యాన్సర్ ఆస్పత్రి సమీపంలో ఫుట్‌పాత్‌పై నివాసముంటున్న వృద్ధురాలు (60) ఆదివారం అర్ధరాత్రి ఫుట్‌పాత్‌పై నడుచుకుంటూ వెళుతుండగా గుర్తుతెలియని ఓ యువకుడు ఆమెను వెంబడించాడు. కొంతదూరం వెళ్లాక వృద్ధురాలిని అటకాయించిన ఆగంతకుడు ఆమెను చంపేస్తానంటూ.. బెదిరించి బలవంతంగా పక్కనున్న ఖాళీ స్థలంలోకి తీసుకువెళ్లి లైంగికదాడికి పాల్పడ్డాడు. ఈ సందర్భంగా జరిగిన పెనుగులాటలో వృద్ధురాలి వద్దనున్న ఫోన్ కిందపడిపోవడంతో పాటు ఆమె దుస్తులు చిరిగిపోయాయి. బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదుతో బంజారాహిల్స్ పోలీసులు బీఎన్ఎస్ 64(1),303(2) సెక్షన్ కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. బాధితురాలు ఇచ్చిన సమాచారం ఆధారంగా లైంగికదాడికి పాల్పడిన వ్యక్తి భరత్ అనే పాతనేరస్తుడు అని గుర్తించిన పోలీసులు అతడిని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నట్లు తెలుస్తోంది.

పిల్లల్లో సృజనాత్మకత, సంస్కృతిని పెంచే వేదికలు ఎంతో అవసరం : నర్వ పవన్





కూకట్ పల్లి, నవంబర్ 23 (క్రైమ్ మిర్రర్) : ఆల్విన్ కాలనీ లోని శ్రీ సరస్వతి బాల సంస్కార కేంద్రం ఆధ్వర్యంలో 'బాల బాలికల సమ్మేళనం' ఎంతో ఉత్సాహంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నర్వ పవన్ హాజరై కార్యక్రమన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులు రూపొందించిన వివిధ సైన్స్ నమూనాలను, చిత్రలేఖనాలు, విద్యా ప్రదర్శనలను ఆసక్తిగా తిలకించారు. చిన్నారులు, ఉపాధ్యాయులు, నిర్వాహకులతో కాసేపు ముచ్చటించారు. ఈ సందర్భంగా నర్వ పవన్ మాట్లాడుతూ బాల సంస్కార కేంద్రాలు అందిస్తున్న సేవలు నిజంగా అమూల్యమైనవి. చిన్నారుల లేత మనసుల్లో బలమైన నైతిక విలువలు, భారతీయ సంస్కృతి, సంపూర్ణ విద్యను నింపడం ద్వారా ఈ కేంద్రాలు మన సమాజ భవిష్యత్తుకు బలమైన పునాది వేస్తున్నాయని కొనియాడారు. చిన్నారుల ప్రతిభను, సృజనాత్మకతను అభినందిస్తూ, చిన్న వయసులోనే పిల్లల్లో క్రమశిక్షణ, సంస్కృతి, సృజనాత్మకతను పెంపొందించడానికి ఇలాంటి వేదికలు ఎంతో దోహదపడతాయని ఆయన పేర్కొన్నారు. ఈ సమ్మేళనంలో స్థానిక చిన్నారులు, ఉపాధ్యాయులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూములు వేలం వేస్తే సి పి ఎం పార్టీ చూస్తూ ఊరుకోదు

మాజీ శాసన సభ్యులు జూలకంటి రంగారెడ్డి



కూకట్ పల్లి, నవంబర్ 23 (క్రైమ్ మిర్రర్): ప్రజా ప్రయోజనాల కోసం స్థానిక రైతుల వద్ద కొనుగోలు చేసిన భూములను ప్రజల అవసరాలకు మాత్రమే వినియోగించాలి తప్ప రియల్ ఎస్టేట్ వ్యాపారం చేయడం సరికాదని ప్రభుత్వంపై మండిపడ్డ మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి.భూముల వేలానికి వ్యతిరేకంగా ఎమ్మెల్యే మాధవరం చేపట్టిన దీక్షకు సంఘీభావం తెలియజేసిన ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ భూములను వేలం పాట వేసి, ప్రభుత్వం రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తే నిరంతరం ప్రజల పక్షాన పోరాడుతూ ప్రజలకు అండగా ఉండే ఎర్రజెండా సి పి ఎం పార్టీ చూస్తూ ఊరుకోదు అని అన్నారు. ప్రభుత్వం ప్రజల ఆస్తులు కాపాడటానికి పని చేయాలి తప్ప. భూములు వేలం వేసి రియల్ ఎస్టేట్ వ్యాపారం చేయడం సరికాదని, ప్రభుత్వానికి చేతనైతే ప్రజలకు ఉపయోగపడేలా, ప్రభుత్వ కలశాల, ప్రభుత్వ వైద్య శాల, క్రీడా మైదానం,అంగన్వాడీ కేంద్రాలు, లాంటి ప్రజలకు ప్రయోజనం చేకూరేలా అభివృద్ధి పనులు చేపట్టాలని తెలియజేస్తూ, ఒక పక్క నిరుపేదలు నాళాలు , చెరువులు ఆక్రమించారని చెపుతూ, వాటిని తొలగించి అభివృద్ధి చేశామని చెప్పుకుంటున్న ప్రభుత్వం, ప్రభుత్వ భూములు అమ్మకానికి పెట్టడం ఏమిటని ప్రభుత్వంపై మండి పడ్డారు. కూకట్ పల్లి రైతుల వద్ద ప్రజాప్రయోజనా లకు కొన్న భూములు ఇవి ప్రజల అవసరాలకు మాత్రమే వినియోగించాలని , ఈ ట్రక్ పార్కింగ్ భూములను వేలం వేస్తే చూస్తూ ఊరుకోమని ,ప్రభుత్వం తక్షణమే భూముల వేలం నిలిపివేసి ప్రజలకు ఉపయోగపడేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ దీక్షలో కూకట్ పల్లి నియోజకవర్గం సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఐలాపురం రాజశేఖర్, సిపిఎం కూకట్పల్లి మండల కార్యదర్శి ఎం శంకర్, సీపీఐ జిల్లా కార్యదర్శి ఉమ మహేశ్, కృష్ణ, సిపిఎం నాయకులు ఏ.విజయ, బి.రాములు, చెన్నకేశవులు, కులుకాని లక్ష్మణ్,సునీత,కోఆర్డినేటర్ సతీష్ అరోరా,మాజీ కార్పొరేటర్లు, జూపల్లి సత్యనారాయణ, ముద్దం నరసింహ తదితరులు పాల్గొన్నారు.

నిమ్స్‌లో అక్రమాలు!

ఈ విధానం ద్వారా వాస్తవంగా వినియోగించని ఇంప్లాంట్లకు కూడా యుటిలైజేషన్ సర్టిఫికెట్లు సృష్టించి బిల్లులు పొందే అవకాశం ఉందని ఏసీబీ అధికారులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఈ క్రమంలో కోట్ల రూపాయల కుంభకోణం జరిగి ఉంటుందని దర్యాప్తు సంస్థలు ప్రాథమిక అంచనాకు వచ్చినట్లు సమాచారం. ఈ అంశాలపై ఇప్పటికే లక్ష్మీభాస్కర్, సహా మరికొందరు అధికారులను ఏసీబీ ప్రశ్నించిన విషయం తెలిసిందే. తాజాగా కొందరు గత డైరెక్టర్లతో పాటు పరిపాలనా వ్యవహారాలు చూసే సంబంధిత అధికారులు, సంబంధిత విభాగాల అధికారులను విచారించేందుకు ఏసీబీ అధికారులు రంగం సిద్ధం చేసినట్లు సమాచారం. ముఖ్యంగా ఆర్థో, న్యూరో, నెఫ్రాలజీ, కార్డియో విభాగాలలో ఈ ఇంప్లాంట్ల నిలువలు బయటపడినట్లు సమాచారం. ఇంప్లాంట్లు, ఇతర వైద్య సామాగ్రి వ్యవహారంలో దవాఖానకు చెందిన కొందరు వైద్యులు, నర్సింగ్ సిబ్బందితో పాటు కొందరు పరిపాలనాధికారులు సరఫరాదారులతో కుమ్మక్కైనట్లు ఏసీబీ అనుమానిస్తోంది.

మాజీ రౌడీషీటర్ దారుణ హత్య

కొత్వాల్‌గూడ ఎకోపార్కు సమీపంలో ఘటన



శంషాబాద్ రూరల్, నవంబర్ 23 : పాతకక్షలు, ప్రత్యర్థుల మధ్య ఆధిపత్యపోరు నేపథ్యంలో ఎంఐఎం నాయకుడు, మాజీ రౌడీషీటర్ మూర్తుజ అలీ(మూర్తుజ పైల్వాన్) దారుణ హత్యకు గురయ్యాడు. ఈ సంఘటన శంషాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకున్నది. పోలీసులు, స్థానికుల వివరాల ప్రకారం.. రాజేంద్రనగర్ ప్రాంతానికి చెందిన మాజీ రౌడీషీటర్ మూర్తుజ అలీ పలు కేసుల్లో నిందితుడు. 2015లో మీరాలం ట్యాంక్ వద్ద జరిగిన ఓ హత్య కేసులో, 2021లో మరో హత్య కేసులో అతడి పేరు ప్రధానంగా ఉన్నట్టు సమాచారం. పాతకక్షల నేపథ్యంలో సోమవారం సాయంత్రం హిమాయత్‌సాగర్ సమీపంలోని కొత్వాల్‌గూడ ఏకోపార్కు వద్ద ఉన్న అతడిపై గుర్తు తెలియని దుండగులు కత్తులు, తల్వార్లతో దాడికి పాల్పడ్డారు. ఈ దాడిలో అతనికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు అతడిని అత్తాపూర్‌లోని ఓ ప్రైయివేటు దవాఖానకు తరలించారు. వైద్యులు పరీక్షించి అప్పటికే మృతి చెందినట్లు తెలిపారు. మూర్తుజ అలీ హత్యకు గురైన విషయం తెలుసుకున్న ఆయన అనుచరులు ఆసుపత్రి వద్దకు భారీగా చేరుకున్నారు. దీంతో ఎలాంటి గొడవలు జరగకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

కంటి అద్దాల సరఫరాకు టెండర్ల ఆహ్వానం

26వ తేదీ సాయంత్రం 4 గంటల్లోపు దరఖాస్తుల సమర్పణ

డీఎంహెచ్ఓ డాక్టర్ నరేందర్ రాథోడ్



మంచిర్యాల నవంబర్ 23 (క్రైమ్ మిర్రర్) : జాతీయ అంధత్వ నివారణ కార్యక్రమం కింద జిల్లాలో కంటి అద్దాల సరఫరా కోసం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అర్హత కలిగిన ఏజెన్సీల నుంచి సీల్డ్ టెండర్లను ఆహ్వానించింది. ఈ మేరకు డీఎంహెచ్ఓ డాక్టర్ నరేందర్ రాథోడ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 21 నుంచి 26వ తేదీ వరకు టెండర్ దరఖాస్తు పత్రాలను పొందవచ్చని పేర్కొన్నారు. పూర్తి చేసిన టెండర్ పత్రాలను ఈ నెల 26వ తేదీ సాయంత్రం 4 గంటల్లోపు మంచిర్యాల ఐడీఓసీలోని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో సమర్పించాలని సూచించారు. టెండర్ నిబంధనలు, ఇతర వివరాలను జిల్లా అధికారిక వెబ్‌సైట్‌లో పొందుపరిచినట్లు తెలిపారు. అర్హత కలిగిన ఏజెన్సీలు నిర్ణీత గడువులోగా టెండర్లలో పాల్గొనాలని కోరారు.

ద్విచక్ర వాహనం పై నుంచి పడి మహిళ మృతి

క్రైమ్ మిర్రర్,నేరేడుచర్ల: అతివేగంగా, నిర్లక్ష్యంగా ద్విచక్ర వాహనం నడపడం వల్లన వెనుక కూర్చున్న మహిళ అదుపు తప్పి కింద పడి తలకి తీవ్ర గాయం కావడంతో మృతి చెందిన సంఘటన సోమవారం దిర్శించర్ల గ్రామ శివారులో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం సోమవారం ఉదయం సుమారు 10:30 గంటల సమయంలో రాఘవాపురం గ్రామానికి చెందిన రేణపంగ స్వర్ణలత (50), భర్త భిక్షం, కిరాణా షాపు వ్యాపారం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు.కాగా స్వర్ణలత తన భర్త రేణపంగ భిక్షంతో కలిసి తమ టీవీఎస్ ఎక్స్ఎల్ మోటార్ సైకిల్ నంబర్ టీజీ29డి3260 పై కిరాణా సామాన్లు కొనుగోలు చేయడానికి రాఘవాపురం గ్రామం నుండి నేరేడుచర్లకు బయలుదేరారు.ఈ క్రమంలో దారిలో దిర్శించర్ల గ్రామ శివారులోని డంపింగ్ యార్డు వద్దకు చేరుకోగానే, మోటార్ సైకిల్ నడుపుతున్న భిక్షం అతివేగంగా, అజాగ్రత్తగా వాహనాన్ని నడుపుతూ ఒక్కసారిగా బ్రేక్ వేయడంతో వెనుక కూర్చున్న స్వర్ణలత ప్రమాదవశాత్తు వాహనం పై నుంచి జారి కింద పడిపోయారు. ఈ ప్రమాదంలో ఆమె తలకు బలమైన గాయం కావడంతో అక్కడికక్కడే మృతి చెందారు. ఈ ఘటనపై మృతురాలి కుమారుడు రేణపంగ చంద్రపాల్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు నేరేడుచర్ల పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు మండల ఎస్ఐ గోపాల్ రెడ్డి తెలిపారు.

హుడా ట్రక్ పార్కింగ్ వద్ద బీజేపీ ధర్నా

హుడా ట్రక్ పార్క్ ప్రజా ప్రయోజనాలకే ఉపయోగించాలి

మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్

బాలానగర్, నవంబర్ 23 (క్రైమ్ మిర్రర్) : కుకట్‌పల్లి హుడా ట్రక్ పార్కింగ్ వద్ద నిర్వహించిన బీజేపీ ధర్నా కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు కాంచి మహేందర్ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా బీజేపీ అధ్యక్షులు గిరి వర్ధన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, కుకట్‌పల్లి హుడా ట్రక్ పార్కింగ్ స్థలం ప్రజలకు సంబంధించిన ఆస్తి అని, దానిని ప్రజా ప్రయోజనాలకే వినియోగించాలని డిమాండ్ చేశారు. ప్రజా ఆస్తులను పరిరక్షించడం, ప్రజా హక్కుల కోసం పోరాడటం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం బీజేపీ నాయకులు, కార్యకర్తలు ఐక్యంగా ప్రజల పక్షాన నిలుస్తారని తెలిపారు.

ఉద్యోగం ఆశచూపి యువతికి టోకరా

కూకట్ పల్లి, నవంబర్ 23 (క్రైమ్ మిర్రర్) : ప్రముఖ సాఫ్ట్‌వేర్ కంపెనీలలో ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ నిరుద్యోగులను బురిడీ కొట్టిస్తున్న మరో కేటుగాడిని సైబరాబాద్ పోలీసులు అరెస్టు చేశారు. బీటెక్ విద్యార్థిని వద్ద రూ.1,61,148 వసూలు చేసిన నిందితుడిని కేపీహెచ్‌బీ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. పోలీసుల కథనం ప్రకారం... కేపీహెచ్‌బీ పరిధిలో నివాసం ఉండే బీటెక్ విద్యార్థిని ఉస్తుమూరి మల్లేశ్వరి(21)కి స్నేహితురాలు నంబుల కీర్తి ద్వారా నిందితుడు పోలవరపు సురేష్(33)తో పరిచయం ఏర్పడింది. లింక్డ్‌ఇన్ వేదికగా ఉద్యోగార్థులను పరిచయం చేసుకునే సురేష్.. సాఫ్ట్‌వేర్ కొలువులు ఇప్పిస్తానని నమ్మబలికేవాడు. ఇదే తరహాలో మల్లేశ్వరిని నమ్మించి విడతల వారీగా వివిధ బ్యాంకు ఖాతాలకు రూ.1,61,148 బదిలీ చేయించుకున్నాడు. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేపీహెచ్‌బీ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. దర్యాప్తునకు హాజరుకాకుండా తప్పించుకు తిరుగుతున్న సురేష్ ఆచూకీపై ప్రత్యేక బృందం నిఘా ఉంచింది. విశ్వసనీయ సమాచారంతో ఆదివారం రాత్రి ఆంధ్రప్రదేశ్‌లోని కాకినాడ జిల్లా కరప ప్రాంతంలో అతడిని అదుపులోకి తీసుకున్నారు. సోమవారం కేపీహెచ్‌బీ పోలీస్‌స్టేషన్‌లో అరెస్టు చేసి న్యాయస్థానంలో హాజరుపరిచారు.



వాన రాశి పోషయ్య మృతి పట్ల సంతాపం తెలిపిన – సల్ల రాజు

చిట్యాల క్రైమ్ మిర్రర్:యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ పట్టణానికి చెందిన వాన రాశి పోషయ్య అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న చిట్యాల కు చెందిన బేడ బుడగ జంగాల రాష్ట్ర నాయకులు సల్ల రాజు, పాస్టర్ ఎదురుగట్ల ఆనందరావు మృతదేహంపై పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపా

నిరుపేదల వైద్యానికి సీఎం రిలీఫ్ ఫండ్ అండ

పేదలకు ఆపత్కాలంలో ఆర్థిక భరోసా కల్పిస్తున్న సీఎం సహాయ నిధి

జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ వరిగుంతం కృష్ణ

పటాన్‌చెరు, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి, నవంబర్ 23: నిరుపేదల వైద్యానికి ముఖ్యమంత్రి సహాయ నిధి అండగా నిలుస్తోందని జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ వరిగుంతం కృష్ణ అన్నారు. అనారోగ్యంతో ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న పేదలకు ఆర్థిక భరోసా కల్పిస్తూ సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ప్రభుత్వం ఆదుకుంటోందని తెలిపారు. సోమవారం నర్సాపూర్ పట్టణంలోని సాయికృష్ణ ఫంక్షన్ హాల్‌లో నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి చేతుల మీదుగా హత్నూర మండలం నస్తీపూర్ గ్రామానికి చెందిన ఎల్లకొండ సంతోషకు రూ.60 వేల చెక్కును, చెంది రాజుకు రూ.44 వేల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ వరిగుంతం కృష్ణ మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు వరమని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పేదల వైద్యానికి పెద్దపీట వేస్తోందని, ఇప్పటికే వేల కోట్ల రూపాయలను సీఎం సహాయ నిధి ద్వారా పేద ప్రజలకు అందజేసిందని తెలిపారు. నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి ఆవుల రాజిరెడ్డి ప్రత్యేక చొరవతో తన సొంత గ్రామమైన నస్తీపూర్‌కు ఇప్పటివరకు సుమారు రూ.4.50 లక్షల సీఎం సహాయ నిధి చెక్కులు మంజూరయ్యాయని వెల్లడించారు. గ్రామంలోని నిరుపేదలకు వైద్య సహాయం అందేలా కృషి చేసిన ఆవుల రాజిరెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హత్నూర కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కర్ర కృష్ణ, టీపీసీసీ రాష్ట్ర మైనార్టీ విభాగం కార్యదర్శి ఎం.ఏ. హకీమ్, నరసింహారెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రియాజ్ అలీ, సర్పంచ్ ఫోరం మండల అధ్యక్షుడు మణిదీప్, హత్నూర మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు అజీజ్ తదితరులు పాల్గొన్నారు.



పరస్పర విమర్శలతో ప్రజలకు ఒరిగేదేమీ లేదు!

రాజకీయ ఆరోపణలు పక్కనపెట్టి.. గుండాల మండల అభివృద్ధిపై దృష్టి పెట్టాలి

పాలకులకు సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు మద్దెపురం రాజు హితవు

క్రైమ్ మిర్రర్, యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో:- గుండాల మండల అభివృద్ధి విషయంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకులు పరస్పర విమర్శలు, ఆరోపణలు మానుకొని ప్రజా సమస్యల పరిష్కారంపై దృష్టి సారించాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు మద్దెపురం రాజు డిమాండ్ చేశారు. రాజకీయ విమర్శలు, ప్రత్యారోపణలతో ప్రజలకు ఎలాంటి ప్రయోజనం లేదని, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడమే పాలకుల ప్రధాన బాధ్యత అని స్పష్టం చేశారు. సోమవారం గుండాల మండల కేంద్రంలో విడుదల చేసిన పత్రికా ప్రకటనలో ఆయన మాట్లాడుతూ.. మండలంలోని గ్రామాలు అనేక సమస్యలతో సతమతమవుతున్నా వాటి పరిష్కారానికి పాలకులు తగిన ప్రాధాన్యత ఇవ్వడం లేదని విమర్శించారు. ప్రజల అవసరాలను పక్కనపెట్టి రాజకీయ ఆధిపత్యం కోసం పరస్పరం విమర్శలు చేసుకోవడం వల్ల అభివృద్ధి కుంటుపడుతుందని పేర్కొన్నారు. మండలంలోని ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలు మూతపడుతున్న పరిస్థితిని ప్రస్తావిస్తూ.. ప్రభుత్వ విద్యా వ్యవస్థను బలోపేతం చేయాలని, పాఠశాలల్లో పూర్తిస్థాయి మౌలిక వసతులు కల్పించాలని కోరారు. ప్రతి గ్రామానికి మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. అధ్వానంగా మారిన గ్రామీణ రహదారులకు తక్షణమే మరమ్మతులు చేపట్టి, అవసరమైన చోట కొత్త రోడ్లు నిర్మించాలని సూచించారు. రైతాంగ సమస్యలపై స్పందిస్తూ నాణ్యమైన విద్యుత్ సరఫరా, సాగునీటి సౌకర్యాల మెరుగుదలకు చర్యలు తీసుకోవాలని కోరారు. నవాబుపేట రిజర్వాయర్ నుంచి నీటిని విడుదల చేసి మండలంలోని చెరువులు, కుంటలను నింపాలని డిమాండ్ చేశారు. తాగునీరు, డ్రైనేజీ వ్యవస్థ, వీధిలైట్లు వంటి కనీస సదుపాయాలను ప్రతి గ్రామంలో పూర్తిస్థాయిలో కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడంతో పాటు అర్హులైన పేదలకు ఇళ్ల స్థలాలు, ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు, పింఛన్లు అందించాలని కోరారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా పాలకులు, అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని హితవు పలికారు.



"ప్రజా సమస్యలపై సీపీఎం పోరాటం"

గుండాల మండల సమగ్రాభివృద్ధి కోసం సీపీఎం నిరంతరం ప్రజల పక్షాన నిలబడి పోరాటాలు చేస్తుందని మద్దెపురం రాజు స్పష్టం చేశారు. గ్రామాల్లో నెలకొన్న సమస్యల పరిష్కారం కోసం అధికారులపై, పాలకులపై ప్రజాస్వామ్య పద్ధతిలో ఒత్తిడి తీసుకువస్తామని తెలిపారు. రాజకీయ పార్టీలు విమర్శలు, ప్రతివిమర్శలను పక్కనపెట్టి ప్రజా సమస్యల పరిష్కారానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. మండల అభివృద్ధి కోసం సీపీఎం చేపట్టే ప్రజా పోరాటాల్లో ప్రజలు పెద్ద సంఖ్యలో భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కమిటీ సభ్యులు యండి ఖలీల్, మల్లెబోయిన బాలయ్య పాల్గొన్నారు.

చేయి ఎత్తినా ఆగని "గజ్వేల్--ప్రజ్ఞాపూర్" ఆర్టీసీ బస్సు!

ఆవంచ, మంగాపూర్ స్టేజీల వద్ద ప్రయాణికులకు తప్పని ఇబ్బందులు

డ్రైవర్ తీరుపై ప్రయాణికుల ఆగ్రహం

పటాన్‌చెరు, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి, నవంబర్ 23: ఉమ్మడి మెదక్ జిల్లాలోని గజ్వేల్--ప్రజ్ఞాపూర్ నుంచి సంగారెడ్డి వరకు ప్రతిరోజూ పదుల సంఖ్యలో ఆర్టీసీ బస్సులు రాకపోకలు సాగిస్తుంటాయి. అయితే కొందరు ఆర్టీసీ సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా మార్గమధ్యంలోని స్టేజీల వద్ద ప్రయాణికులు చేయి ఎత్తి బస్సులను ఆపాలని సూచించినప్పటికీ డ్రైవర్లు బస్సులను ఆపకుండా వెళ్లిపోతున్నారని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సోమవారం ఆవంచ, మంగాపూర్ స్టేజీల వద్ద ప్రయాణికులు చేయి ఎత్తి ఆపేందుకు ప్రయత్నించినప్పటికీ టీఎస్ 36 టీ 4500 నంబర్ గల ఆర్టీసీ బస్సు డ్రైవర్ ఆపకుండా వెళ్లిపోయినట్లు ప్రయాణికులు తెలిపారు. దీంతో తీవ్ర అసహనానికి గురైన కొందరు ప్రయాణికులు దౌల్తాబాద్ బస్టాండ్‌కు చేరుకుని డ్రైవర్, కండక్టర్‌ను నిలదీసినట్లు తెలిసింది. దీనికి స్పందించిన సిబ్బంది వెనుక మూడు బస్సులు వస్తున్నాయని, అందుకే బస్సును ఆపలేదని సమాధానం చెప్పడంతో పాటు, ఈ విషయాన్ని పేపర్‌కు ఇవ్వండి అంటూ వెటకారంగా మాట్లాడినట్లు ప్రయాణికులు ఆరోపిస్తున్నారు. ప్రజా రవాణా వ్యవస్థలో ప్రయాణికులకు అందుబాటులో ఉండాల్సిన ఆర్టీసీ బస్సులు స్టేజీల వద్ద ఆగకపోవడం వల్ల ఉద్యోగులు, విద్యార్థులు, ఇతర ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రయాణికుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న సిబ్బంది తీరుపై ఆర్టీసీ డిపో యాజమాన్యం విచారణ చేపట్టి బాధ్యులపై తగిన చర్యలు తీసుకోవాలని, ప్రతి స్టేజీ వద్ద బస్సులు ఆగేలా పర్యవేక్షణ చేపట్టాలని ప్రయాణికులు డిమాండ్ చేస్తున్నారు.

గజ్వేల్--ప్రజ్ఞాపూర్ డిపో మేనేజర్ వివరణ:

ఈ ఘటనపై క్రైమ్ మిర్రర్ ప్రతినిధి గజ్వేల్--ప్రజ్ఞాపూర్ డిపో మేనేజర్‌ను వివరణ కోరగా విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రయాణికులకు సౌకర్యంగా ఉండేందుకు అన్ని స్టేజిలలో బస్సులు నిలిచేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.



రాజ్యాంగ దినోత్సవ సదస్సును జయప్రదం చేయండి

బహుజనుల స్థితిగతులపై చర్చకు మేధావులు, ప్రజాసంఘాల ప్రతినిధులు హాజరుకావాలి

డిజెఎఫ్ ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షులు ముక్కగల్ల యాదన్న



హత్నూర, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి, నవంబర్ 23: రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ నెల 26న సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం దౌల్తాబాద్‌లో నిర్వహించనున్న సామాజిక సదస్సును జయప్రదం చేయాలని దళిత జర్నలిస్టుల ఫోరమ్ ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షులు ముక్కగల్ల యాదన్న పిలుపునిచ్చారు. సోమవారం దౌల్తాబాద్‌లో సదస్సుకు సంబంధించిన కరపత్రాలను విడుదల చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ.. “77 ఏళ్ల భారత రాజ్యాంగం -- బహుజనుల స్థితిగతులు” అనే అంశంపై సంగారెడ్డి రోడ్డులోని ఆర్‌పీఎస్ ఫంక్షన్ హాల్ లో ఈ సదస్సు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ఆల్ ఇండియా సమతా సైనిక్ దళ్ మాజీ జాతీయ అధ్యక్షుడు ఎస్. చంద్రయ్య, సాహసం రాష్ట్ర అధ్యక్షుడు ముప్పారం ప్రకాష్, స్థానిక తహసీల్దార్ ఫర్హీన్ షేక్, జిన్నారం పోలీస్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ రమణారెడ్డి, స్థానిక ఎస్సై శ్రీధర్ రెడ్డితో పాటు పలువురు బహుజన అభ్యుదయ మేధావులు, ప్రముఖులు హాజరుకానున్నట్లు వెల్లడించారు. రాజ్యాంగం కల్పించిన హక్కులు, సామాజిక న్యాయం, బహుజనుల అభివృద్ధి వంటి అంశాలపై చర్చించనున్న ఈ సదస్సుకు ఉద్యోగులు, ఉపాధ్యాయులు, మహిళలు, సామాజిక ప్రజాసంఘాల ప్రతినిధులు, విద్యార్థి నాయకులు, ప్రజాస్వామ్యవాదులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ముక్కగల్ల యాదన్న విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో దళిత జర్నలిస్టుల ఫోరమ్ నాయకులు కిషన్ రావు, పోచయ్య, కిష్టయ్య, పద్మారావు, మొగలయ్య తదితరులు పాల్గొన్నారు.

పరిశ్రమ ఏర్పాటు చేయాలి.. గ్రామ యువతకు ఉపాధి కల్పించాలి

ఆజాద్ ఇంజినీరింగ్ పరిశ్రమ యాజమాన్యంపై మున్సిపల్ కమిషనర్‌కు ఫిర్యాదు

బీఆర్ఎస్ నాయకుడు మాచబోయిన శ్రీకాంత్



పటాన్‌చెరు, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి, నవంబర్ 23: జిన్నారం మండలం మంగంపేట గ్రామ శివారులో ఆజాద్ ఇంజినీరింగ్ పరిశ్రమ ఏర్పాటు కోసం కేటాయించిన స్థలంలో పనులు వెంటనే ప్రారంభించాలని మంగంపేట గ్రామ బీఆర్ఎస్ నాయకుడు మాచబోయిన శ్రీకాంత్ డిమాండ్ చేశారు. ఈ మేరకు జిన్నారం మున్సిపాలిటీ కమిషనర్‌కు పరిశ్రమ యాజమాన్యంపై ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా మాచబోయిన శ్రీకాంత్ మాట్లాడుతూ మంగంపేట గ్రామ శివారులోని సర్వే నంబర్ 55లో 2022లో ఆజాద్ ఇంజినీరింగ్ పరిశ్రమ ఏర్పాటుకు 18 ఎకరాలకు పైగా స్థలాన్ని కేటాయించారని తెలిపారు. అయితే స్థలం చుట్టూ ఇనుప కంచె ఏర్పాటు చేసిన యాజమాన్యం ఇప్పటివరకు పరిశ్రమ నిర్మాణానికి సంబంధించి ఎలాంటి పనులు ప్రారంభించలేదని ఆరోపించారు. దీంతో మారుమూల గ్రామమైన మంగంపేట అభివృద్ధిపై గ్రామస్తులు పెట్టుకున్న ఆశలు నిరాశలుగా మిగిలిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. పరిశ్రమ ఏర్పాటు జరిగితే గ్రామంలోని చదువుకున్న నిరుద్యోగ యువతీ యువకులతో పాటు మహిళలకు కూడా ఉపాధి అవకాశాలు లభిస్తాయని గ్రామస్తులు ఎన్నో ఆశలు పెట్టుకున్నారని పేర్కొన్నారు. కానీ సంవత్సరాలు గడుస్తున్నా పరిశ్రమ పనులు ప్రారంభం కాకపోవడంతో ఆ ఆశలు నెరవేరడం లేదన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు పరిశ్రమ యాజమాన్యంతో మాట్లాడి గ్రామంలో ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించాలని, పరిశ్రమ నిర్మాణ పనులు వెంటనే ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని మాచబోయిన శ్రీకాంత్ కోరారు. పరిశ్రమ ఏర్పాటు ద్వారా మంగంపేట గ్రామానికి ఉపాధి అవకాశాలతో పాటు అభివృద్ధి కూడా సాధ్యమవుతుందని ఆయన అన్నారు.

జెండా దిమ్మె ఏర్పాటును అడ్డుకోవడంపై తురక కాశ సంఘం పోరుబాట!


చౌటుప్పల్--నారాయణపూర్ రోడ్డుపై రాష్ట్ర అధ్యక్షులు షేక్ బడే సాబ్ మెరుపు ధర్నా

రెండు రోజుల్లో సమస్య పరిష్కరిస్తామని పోలీసుల హామీ -- ధర్నా విరమణ

క్రైమ్ మిర్రర్, యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో:- యాదాద్రి భువనగిరి జిల్లా, సంస్థాన్ నారాయణపూర్ మండలం, గుడిమల్కాపూర్ గ్రామం తురక కాశ సంక్షేమ సంఘం జెండా దిమ్మె ఏర్పాటు విషయంలో స్థానికంగా కొందరు ప్రజాప్రతినిధులు అడ్డంకులు సృష్టించడంపై తురక కాశ సంఘం నాయకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ సంఘం జెండాను ఏర్పాటు చేసుకునే హక్కును అడ్డుకోవడాన్ని నిరసిస్తూ తెలంగాణ తురక కాశ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు షేక్ బడే సాబ్ ఆధ్వర్యంలో చౌటుప్పల్--నారాయణపూర్ ప్రధాన రహదారిపై మెరుపు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు షేక్ బడే సాబ్ మాట్లాడుతూ, తురక కాశ సమాజం ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచే సంఘం జెండా దిమ్మె ఏర్పాటును అడ్డుకోవడం సరైన పద్ధతి కాదని, సమాజ ఐక్యతను దెబ్బతీసే చర్యలను సహించేది లేదని స్పష్టం చేశారు. హక్కుల సాధన కోసం తురక కాశ సమాజం ఐక్యంగా ఉద్యమిస్తుందని హెచ్చరించారు. ధర్నా విషయం తెలుసుకున్న స్థానిక ఎస్సై, సీఐలు సంఘటనా స్థలానికి చేరుకుని నాయకులతో చర్చలు జరిపారు. రెండు రోజుల్లో సమస్యను పరిష్కరించి, జెండా దిమ్మెను తామే స్వయంగా ఏర్పాటు చేయిస్తామని హామీ ఇచ్చారు. పోలీసు అధికారుల హామీని స్వాగతించిన రాష్ట్ర అధ్యక్షులు షేక్ బడే సాబ్ గారు ధర్నాను విరమించారు. ఈ కార్యక్రమం ద్వారా తురక కాశ సమాజం ఐక్యతను, ఆత్మగౌరవాన్ని, హక్కుల సాధన పట్ల ఉన్న పట్టుదలను మరోసారి చాటిచెప్పారు. ఈ కార్యక్రమంలో ఎస్.కె. లతీఫ్, ఇస్మాయిల్, సాహెబ్, హుస్సేన్, రఫీ, నజీర్, మోయినుద్దీన్, నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు యూసుఫ్ తదితర నాయకులతో పాటు భారీ సంఖ్యలో తురక కాశ సంఘం నాయకులు పాల్గొన్నారు



భయ్యా రవి కుటుంబానికి రూ.1.65 లక్షల కుటుంబ భరోసా చెక్కు అందజేత



చిట్యాల: చిట్యాల మండల ఫోటో అండ్ వీడియోగ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మండల ఉపాధ్యక్షుడు, చిన్నకాపర్తి గ్రామానికి చెందిన దివంగత భయ్యా రవి కుటుంబానికి రూ.1,65,000 విలువైన కుటుంబ భరోసా చెక్కును అందజేశారు. మండల అధ్యక్షుడు దేవనబోయిన సైదులు, కుటుంబ భరోసా ఇన్‌చార్జి సిలువేరు కృష్ణ అధ్యక్షతన రాష్ట్ర, నల్గొండ జిల్లా ఫోటోగ్రఫీ నాయకుల ఆధ్వర్యంలో ఈ చెక్కు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు ఏళ్ల బయ్యన్న, జిల్లా కార్యదర్శి ముప్ప సుఖేందర్ రెడ్డి, జిల్లా సహాయ కార్యదర్శి ఆవుల ఆనంద్, మండల ప్రధాన కార్యదర్శి కూరాకుల సుధీర్, కోశాధికారి చొప్పరి లింగస్వామి, ఏనుగు రవీందర్ రెడ్డి, నూనె యాదగిరి, చిరగొని రవి, పబ్బు సత్యం, ఎద్దు శేఖర్, చిలివేరు పరమేష్, చిరగొని శ్రీనివాస్, అవిశెట్టి మల్లేష్, మునగాల శ్రీకాంత్, పబ్బు గిరి, చిరగొని రమేష్, పంగరెక్క ప్రణయ్, సిలువేరు నరేష్ తదితరులు పాల్గొన్నారు.

గౌడ కులస్తుల కార్తీక వనభోజనాలు

క్రైమ్ మిర్రర్,మంగపేట: మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన మల్లూరు శ్రీ హేమాచల లక్ష్మీనరసింహ స్వామివారి క్షేత్రంలో సోమవారం గీత కార్మికుల ఆత్మీయ సమ్మేళనం,కార్తీక వనభోజనాలు ఘనంగా జరిగాయి. చెరుపల్లి గ్రామానికి చెందిన గీత కార్మికుడు గాజుల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఈ వనభోజన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా నిర్వహించిన ఆత్మీయ సమావేశంలో మండల వ్యాప్తంగా గీత కార్మికులు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై చర్చించారు.ఈ కార్యక్రమానికి చెరుపల్లి గ్రామానికి చెందిన జూనియర్ న్యాయవాది గాజుల శ్రావణ్ కుమార్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు.మండలంలోని గీత కార్మికులకు ప్రమాద బీమా, కాటమయ్య రక్షణ కిట్లు, చేయూత పెన్షన్ వంటి ప్రభుత్వ సంక్షేమ పథకాలు పూర్తిస్థాయిలో అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.కేవలం గీత వృత్తినే నమ్ముకుని జీవిస్తున్న కుటుంబాలకు ప్రభుత్వం నుండి ఆశించిన స్థాయిలో సాయం దక్కడం లేదని పేర్కొన్నారు.ఏజెన్సీ చట్టాల పేరుతో వృత్తిదారులకు ఎదురవుతున్న ఆటంకాలను తక్షణమే తొలగించి, తమ కుటుంబాలకు భరోసా కల్పించాలని డిమాండ్ చేశారు. సమస్యలను ప్రభుత్వం పరిష్కరించకపోతే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. అనంతరం వృద్ధాప్యంలో ఉన్న సీనియర్ గీత కార్మికులను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో గౌడ కులస్తులు రావుల శ్రీనివాస్, గాజుల ఈశ్వరయ్య, నక్క యాకయ్య, గంట డేగరాజు, గంట చిట్టిబాబు, గాజుల పవన్ కుమార్, గాజుల లక్ష్మయ్య, బొంబోతుల మురళి, బండపల్లి యాకయ్య, గడ్డం పరమేష్, గడ్డం మల్లయ్య, గౌన్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.





సిఎంసీ ప్రజావాణిలో 53 ఫిర్యాదులు...

ఫిర్యాదులలో టౌన్ ప్లానింగ్ అధికం 34 ఫిర్యాదులు స్వీకరణ.

వెంటనే పరిష్కరించాలని కమిషనర్ ఆదేశం

క్రైమ్ మిర్రర్: సైబరాబాద్ సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (సిఎంసీ) ప్రధాన కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో సిఎంసీ కమిషనర్ ప్రజలతో నేరుగా మాట్లాడి వారి సమస్యలు విన్నారు. మొత్తం 53 ఫిర్యాదులు స్వీకరించారు. శాఖల వారీగా ఫిర్యాదులు:

- టౌన్ ప్లానింగ్: 34
- ఇంజినీరింగ్: 11
- భూసేకరణ: 2
- పారిశుద్ధ్యం: 2
- ఎలక్ట్రికల్: 1
- ఫైనాన్స్ & అకౌంట్స్: 1
- చెరువులు: 1
- రెవెన్యూ (ఆస్తి పన్ను): 1

ప్రతి ఫిర్యాదుకు ప్రత్యేక గుర్తింపు సంఖ్య (యూనిక్యూ ఐడి) కేటాయించి, గ్రీవెన్స్ ట్రాకింగ్ లింక్ ద్వారా పరిష్కార స్థితిని తెలుసుకునే అవకాశం కల్పించారు. ఈ సందర్భంగా కమిషనర్ సంబంధిత శాఖల అధిపతులను ప్రతి ఫిర్యాదుపై తక్షణమే చర్యలు తీసుకుని నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని ఆదేశించారు.

శేరిలింగంపల్లి జోన్‌లో ప్రజావాణి – 23 వినతులు స్వీకరణ.....

క్రైమ్ మిర్రర్ శేరిలింగంపల్లి: శేరిలింగంపల్లి జోనల్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. ప్రజల నుండి వచ్చిన వినతులను స్వీకరించి, వారి సమస్యలను అధికారులతో కలిసి తెలుసుకున్నారు. పురపాలక సేవలకు సంబంధించిన పలు అంశాలపై వినతులు అందాయి. అన్ని ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించి, సంబంధిత అధికారులకు తక్షణమే పరిష్కార చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

సర్కిల్ వారీగా వినతులు:

- శేరిలింగంపల్లి సర్కిల్: 9, మియాపూర్ సర్కిల్: 5,- అమీన్‌పూర్ సర్కిల్ 3,నార్సింగి సర్కిల్ 2, పటాన్‌చెరు సర్కిల్: 1,జోనల్ కార్యాలయం: 3 ప్రజల సమస్యలను సమర్థవంతంగా, వేగంగా పరిష్కరించడం ద్వారా ప్రజాభిముఖ, పారదర్శక పాలన అందించడమే లక్ష్యమని జోనల్ కమిషనర్ నారాయణ్ అమిత్, ఐఏఎస్ తెలిపారు.



కార్తికేయ హాస్పిటల్ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా అయ్యప్ప పడిపూజ.





కోదాడ, నవంబర్ 23 (క్రైమ్ మిర్రర్): కోదాడ :కార్తిక మాసం, అయ్యప్ప స్వామి మాలధారణను పురస్కరించుకొని కార్తికేయ హాస్పిటల్ డాక్టర్ ఎర్ర ఆధ్వర్యంలో నిర్వహించిన అయ్యప్ప స్వామి పడిపూజ, భజన కార్యక్రమం అంగరంగ వైభవంగా, అత్యంత భక్తిశ్రద్ధలతో దిగ్విజయంగా జరిగింది. ఈ సందర్భంగా అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి, సంప్రదాయబద్ధంగా పడిపూజ కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. భక్తుల ఆధ్యాత్మిక చింతన, స్వామివారి నామస్మరణతో కార్యక్రమ ప్రాంగణం భక్తి భావంతో పులకించిపోయింది.ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో అయ్యప్ప స్వాములు, భవానీలు, భక్తులు తరలివచ్చి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. స్వామివారి పాదాలకు పూజలు నిర్వహిస్తూ భక్తులు తమ భక్తిని చాటుకున్నారు. అనంతరం నిర్వహించిన భజన కార్యక్రమం భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. అయ్యప్ప స్వామి భజన గీతాలు, భక్తి కీర్తనలు, శరణుఘోషతో ఆ ప్రాంతమంతా మారుమోగింది. స్వామియే శరణం అయ్యప్ప అనే నినాదాలతో కాలనీలో ఆధ్యాత్మిక వాతావరణం వెల్లివిరిసింది.కార్తిక మాసంలో అయ్యప్ప స్వామిని భక్తిశ్రద్ధలతో ఆరాధించడం, మాలధారణ చేసి నియమనిష్ఠలతో దీక్షను కొనసాగించడం ఎంతో విశిష్టమైనదని ఈ సందర్భంగా భక్తులు పేర్కొన్నారు. ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు భక్తుల్లో భక్తిభావాన్ని పెంపొందించడంతో పాటు ఐకమత్యం, సేవాభావం, సోదరభావాన్ని చాటుతాయని తెలిపారు.కార్తికేయ హాస్పిటల్ డాక్టర్ ఎర్ర సుధాకర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ పడిపూజ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు, భవానీలు, భక్తులు ఉత్సాహంగా పాల్గొని స్వామివారి సేవల్లో భాగస్వాములయ్యారు. కార్యక్రమం ఆద్యంతం భక్తి పారవశ్యంతో కొనసాగి అందరినీ ఆకట్టుకుంది. పడిపూజ, భజన కార్యక్రమం విజయవంతం కావడంతో నిర్వాహకులు ఆనందం వ్యక్తం చేశారు. స్వామివారి కృపాకటాక్షాలు ప్రతి ఒక్కరిపై ఉండాలని, ప్రజలందరూ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని భక్తులు ప్రార్థించారు.

నిజామాబాద్ జిల్లా రజక కుల బంధువులందరిని ఆహ్వానించిన గోపి రజక & పెంటొల్ల లక్ష్మణ్

హలో రజక.....డిసెంబర్ 12న చలో సిద్దిపేట

పార్టీలకు, సంఘాలకు అతీతంగా ప్రతిఒక్కరు హాజరుకావాలి : మొగిలి స్వామిరాజ్

ఐక్యతే మన ఆయుధం..... భావితరాల అభివృద్ధే మన లక్ష్యం: మల్లెపూల శంకర్

క్రైమ్ మిర్రర్,బోధన్:- నిజామాబాద్ జిల్లా రజక కుల బందువులు , మేధావులు, విద్యావంతులు, మహిళలు, కళాకారులు ,యువత ,కుల వృత్తిదారులు, వయోవృద్ధులు, ప్రజాప్రతినిధులు , రజక రాజకీయ నాయకులు ,రజక సంఘాల నాయకులు ప్రతిఒక్కరూ డిసెంబర్ 12న సిద్దిపేటలో జరిగే 4వ మహాసభకు సాధారంగా ఆహ్వానించిన తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక మరియు నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు పెంటొల్ల లక్ష్మణ్. బోధన్ పట్టణంలోని శంకర్ నగర్ యందు శ్రీ మహాలక్ష్మి మందిర్ కళ్యాణ మంటపంలో తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి జిల్లా అధ్యక్షులు పెంటొల్ల లక్ష్మణ్, జిల్లా కార్యదర్శి మల్లెపూల శంకర్ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన జిల్లా ముఖ్య నాయకుల సమావేశానికి రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక, రాష్ట్ర ఉపాధ్యక్షులు సాంబరాజు కుమార్, రాష్ట్ర కన్వీనర్ శాగంటి వెంకటేష్,కళామండలి రాష్ట్ర ఉపాధ్యక్షులు మొగిలి స్వామిరాజ్ ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు.

పార్టీలకు, సంఘాలకు అతీతంగా ప్రతిఒక్కరు హాజరుకావాలి

కళామండలి రాష్ట్ర ఉపాధ్యక్షులు మొగిలి స్వామిరాజ్ మాట్లాడుతూ.....రజక కుల బంధువులు వివిధ పార్టీలలో , వివిధ రజక సంఘాలలో పనిచేస్తున్నప్పటికీ మనమంతా ఒకటే అనే సంకేతాలు ప్రభుత్వాలకు , ప్రతిపక్షాలకు, రాజకీయ నాయకులకు సమాజానికి తెలిసే విధంగా సిద్దిపేటలో జరిగే 4వ మహాసభకు రాష్ట్ర రజక కులస్తులందరు అత్యధిక సంఖ్యలో పాల్గొని మహాసభను విజయవంతం చేయాలని వారు కోరారు .

ఐక్యతే మన ఆయుధం..... భావితరాల అభివృద్ధే మన లక్ష్యం

జిల్లా కార్యదర్శి మల్లెపూల శంకర్ మాట్లాడుతూ..... మనమంత ఐక్యమత్యంగా ఉంటూ సంక్షేమ పథకాలకోసం, ఎస్సీ రిజర్వేషన్ కోసం, రాజకీయంగా ఎదుగుదల కోసం భావితరాల భవిష్యత్తు కోసం అభివృద్ధి కోసం పాటుపడాలని కోరుతూ సిద్దిపేటలో జరిగే 4వ మహాసభకు ప్రతిఒక్కరూ హాజరై విజయవంతం చేయాలని కోరారు.

సమావేశానికి హాజరైన నాయకులు

రాకాసి పేట్ అధ్యక్షులు యాదగిరి అశోక్ , మీడియా ఇంచార్జి మల్లెపూల శంకర్ , గౌరవ సలహాదారులు గడ్డం నాగయ్య,రజక సంఘం అధ్యక్షులు పెంటొల్ల దర్మయ్య , వీడిసి మెంబర్ కూనపల్లి గోపి , యూత్ సభ్యులు మల్లెపూల ప్రవీణ్ , పట్టణ ముఖ్యసలహాదారులు కూనపల్లి రమేష , మల్లెపూల సుధాకర్, అచన్ పల్లి సభ్యులు ఎర్రొల్ల రాంచందర్, యూత్ విభాగం పెంటొల్ల హన్మన్లు, కార్యవర్గ సభ్యులు కొండలవాడి బాబు , కూనెపల్లి రాజు,గడ్డం మోహన్ తదితరులు పాల్గొన్నారు.



జలదోపిడీని అరికట్టాలి.. పెన్షన్ల కోతను వెంటనే నిలిపివేయాలి!

510 అడుగుల డెడ్ స్టోరేజ్ నుంచి నీటి తరలింపుపై ప్రభుత్వ నిర్లక్ష్యం.. 4.5 లక్షల పెన్షన్ల తొలగింపుపై ఆగ్రహం

జలదోపిడీని అరికట్టకపోతే బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ప్రత్యక్ష ప్రజా ఉద్యమం: మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్



కోదాడ, నవంబర్ 23 (క్రైమ్ మిర్రర్): రాష్ట్రంలో ఒకవైపు నాగార్జున సాగర్ జలాశయం నుంచి 510 అడుగుల డెడ్ స్టోరేజ్ స్థాయి నుంచి నీటిని తరలిస్తున్నా కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని, మరోవైపు కొత్త పెన్షన్ల పేరుతో పేదలు, వృద్ధులు, దివ్యాంగులను ఇబ్బందులకు గురిచేస్తోందని కోదాడ మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ తీవ్రస్థాయిలో విమర్శించారు. జలదోపిడీని అరికట్టడంతో పాటు తొలగించిన అర్హులైన పెన్షన్లను వెంటనే పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ప్రత్యక్ష ప్రజా ఉద్యమం చేపడతామని హెచ్చరించారు.సోమవారం కోదాడలోని తన నివాసంలో మాజీ శాసనసభ్యులు తిప్పన విజయసింహా రెడ్డితో కలిసి నియోజకవర్గస్థాయి ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బొల్లం మల్లయ్య యాదవ్ మాట్లాడుతూ.. నాగార్జున సాగర్ జలాశయంలో గత ఏడాది కాలంగా 510 అడుగుల డెడ్ స్టోరేజ్ స్థాయి నుంచి సొరంగాల ద్వారా నీటిని తరలిస్తున్నారని ఆరోపించారు. ఇంతటి కీలకమైన అంశంపై రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడం ఆందోళన కలిగిస్తోందన్నారు. ఈ పరిణామం వల్ల సాగర్ ఆయకట్టు రైతాంగంతో పాటు హైదరాబాద్ నగర ప్రజల తాగునీటి అవసరాలకు కూడా భవిష్యత్తులో ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.

సాగర్ జలదోపిడీపై ప్రభుత్వం సమాధానం చెప్పాలి

నాడు కాళోజీ నారాయణరావు నాగార్జున సాగర్‌ను గంగగోవుతో పోలుస్తూ చేసిన వ్యాఖ్యలను గుర్తుచేస్తూ.. ఉమ్మడి రాష్ట్రంలో ఎదురైన నీటి అన్యాయాలు స్వరాష్ట్రంలోనూ పునరావృతం కావడం దురదృష్టకరమన్నారు. కృష్ణా పరివాహక ప్రాంతం ఉమ్మడి రాష్ట్రం కంటే ఘోరంగా ఎడారిగా మారే పరిస్థితి ఏర్పడుతోందని విమర్శించారు.నాగార్జున సాగర్‌లో నీటి తరలింపుపై ముఖ్యమంత్రి, నీటిపారుదల శాఖ మంత్రి మొదట్లో స్పందించకపోవడం, పత్రికల్లో వాస్తవాలు వెలుగులోకి వచ్చి బీఆర్ఎస్ నాయకులు, మేధావులు ప్రశ్నించిన తర్వాతే ఇంజనీర్లకు నోటీసులు ఇవ్వడం వెనుక ప్రభుత్వ ఉద్దేశం ఏమిటని ప్రశ్నించారు. కేఆర్ఎంబీకి లేఖలు రాయడం, అధికారులకు నోటీసులు ఇవ్వడంతో బాధ్యత ముగిసినట్లు భావించకూడదని హితవు పలికారు. తెలంగాణ ప్రజల ప్రయోజనాలను కాపాడుతూ జలదోపిడీని తక్షణమే అరికట్టాలని, ఈ వ్యవహారంపై ప్రభుత్వం ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.ఈ అంశంపై బీఆర్ఎస్ ప్రతినిధి బృందం కేఆర్ఎంబీ సమావేశం వద్దకు వెళ్తోందని, మరుసటి రోజు ఉమ్మడి జిల్లా ప్రజాప్రతినిధులంతా నాగార్జున సాగర్ డ్యామ్‌ను సందర్శించనున్నారని తెలిపారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి నీటి దోపిడీని అరికట్టాలని, లేనిపక్షంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ప్రజలను సమీకరించి ప్రత్యక్ష ఆందోళన చేపడతామని హెచ్చరించారు.

4.5 లక్షల పెన్షన్లు తొలగించడం పేదలపై భారమా?

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రచార ఆర్భాటాలకే ప్రాధాన్యత ఇస్తోందని, ప్రజా సంక్షేమాన్ని విస్మరించిందని బొల్లం మల్లయ్య యాదవ్ విమర్శించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో వృద్ధాప్య పెన్షన్ వయోపరిమితిని 61 ఏళ్ల నుంచి 57 ఏళ్లకు తగ్గించడంతో పాటు, రూ.2,000 పెన్షన్ అందించామని గుర్తుచేశారు. కానీ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్థిక భారం పేరుతో రాష్ట్రవ్యాప్తంగా సుమారు 4.5 లక్షల పెన్షన్లను, కోదాడ నియోజకవర్గంలోనూ వేలాది పెన్షన్లను తొలగించిందని ఆరోపించారు.అధికారంలోకి వచ్చి మూడేళ్లు గడుస్తున్నా ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చడం లేదని విమర్శించారు. కుడిచేత్తో ఉన్న పెన్షన్లను లాక్కొని, ఎడమచేత్తో కొద్దిమందికి కొత్త పెన్షన్లు మంజూరు చేస్తూ గొప్పలు చెప్పుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. ఎన్నికల సమయంలో దేవుళ్లపై ఒట్లు వేసి వచ్చే నెల నుంచే రూ.4,000 పెన్షన్ ఇస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ నాయకులు ఇప్పుడు ఆ హామీని ఎందుకు విస్మరించారని ప్రశ్నించారు.ప్రస్తుతం సామాన్యులకు ప్రభుత్వ పథకాలు అందాలంటే సిఫార్సులు, పైరవీలు అవసరమయ్యే పరిస్థితి ఏర్పడిందని ఆరోపించారు. అర్హత ఉన్న ప్రతి పేదవారికి ఎలాంటి వివక్ష లేకుండా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించాలని కోరారు.

దివ్యాంగుల పెన్షన్ల విషయంలోనూ అన్యాయమేనా?

దివ్యాంగుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు అత్యంత బాధాకరంగా ఉందని మాజీ ఎమ్మెల్యే ఆవేదన వ్యక్తం చేశారు. సదరం క్యాంపుల నిర్వహణలో అవకతవకలు జరుగుతున్నాయని, అర్హత లేని కొందరికి ధ్రువపత్రాలు మంజూరవుతుండగా, 60 నుంచి 70 శాతం వైకల్యం ఉన్న అసలైన దివ్యాంగులకు సైతం పెన్షన్లు నిరాకరిస్తున్నారని ఆరోపించారు. దివ్యాంగులకు అందాల్సిన రూ.4,000 పెన్షన్ భారమనే ఉద్దేశంతోనే అర్హులైన వారికి కూడా కోతలు విధిస్తున్నారని విమర్శించారు.ఒకవైపు హెలికాప్టర్ల ప్రయాణాలు, ఫైవ్‌స్టార్ హోటళ్లలో భారత్ సమ్మిట్‌లు, సిరిసిల్ల, సిద్దిపేట సభలకు విలాసవంతమైన ఏర్పాట్ల కోసం ప్రజాధనాన్ని ఖర్చు చేస్తున్న ప్రభుత్వం.. మరోవైపు జీవనమే భారంగా మారిన దివ్యాంగులు, వృద్ధులకు పెన్షన్లు ఇవ్వడానికి వెనుకాడటం ఏమిటని నిలదీశారు. ప్రభుత్వ విలాసాలకు నిధులు ఉంటాయి కానీ పేదల సంక్షేమానికి మాత్రం నిధుల కొరత వస్తుందా అని ప్రశ్నించారు. పెన్షన్ల తొలగింపుపై పత్రికల్లో వస్తున్న కథనాలను అధికారులు పరిశీలించాలని, మానవతా దృక్పథంతో అర్హులైన ప్రతి ఒక్కరి దరఖాస్తులను పునఃపరిశీలించాలని కోరారు. ఎలాంటి రాజకీయ వివక్షకు తావులేకుండా అర్హులైన వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులకు వెంటనే పెన్షన్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో కోదాడ పట్టణ అధ్యక్షులు షేక్ నయం, అనంతగిరి మండల అధ్యక్షులు నల్లా భూపాల్ రెడ్డి, చిలుకూరు మండల అధ్యక్షులు జానకిరామాచారి, మోతే మండల అధ్యక్షులు శీలం సైదులు, కోదాడ పట్టణ 9వ వార్డు కౌన్సిలర్ చీమ నరేష్, నడిగూడెం మండల నాయకులు ఆంజనేయులు, కోదాడ మండల నాయకులు పొట్టా కిరణ్, తాళ్లూరి శ్రీనివాస్, వీరయ్య, పొలంపల్లి వెంకటేశ్వర్లు, అష్టల్, కరీం, మాదాల ఉపేందర్, పాషా, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.



మహా పాదయాత్రలో కోలను శంకర్ రెడ్డి

బాలాపూర్ (క్రైమ్ మిర్రర్): కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఆధ్వర్యంలో చేపట్టిన సర్ కార్యక్రమంపై కాంగ్రెస్ తప్పుడు ఆరోపణలకు వ్యతిరేకంగా కరీంనగర్ లో చేపట్టిన మహా పాదయాత్ర లో బీజేపీ రాష్ట్ర సీనియర్ నేత రాష్ట్ర కో ఆపరేటివ్ సెల్ కన్వీనర్ కోలన్ శంకర్ రెడ్డి, చేకూర కృష్ణ రెడ్డి, సత్యనారాయణ, గోపాల్ కూర్మ, సదానంద్ జయ కుమార్ తదితరులు పాల్గొని సంఘీ భావం తెలిపారు. ఈ సందర్భంగా బండి సంజయ్ కుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ దేశ ద్రోహులతో చేతులు కలిపి దేశ రాజ్యాంగంపై, దేశ ప్రజాస్వామ్యంపై చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లి, ప్రజాస్వామ్యాన్ని పరిరక్షిద్దాం అరాచకాన్ని అంతం చేద్దాం అనే నినాదంతో పోరాటం సాగించాలని తెలిపారు.

సంవిధాన్ రక్షా మార్చ్ విజయవంతానికి కాంగ్రెస్ శ్రేణులు సమష్టిగా కృషి చేయాలి



బాలాపూర్ (క్రైమ్ మిర్రర్) : టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో సంవిధాన్ రక్షా మార్చ్ సన్నాహక సమావేశంలో పాల్గొన్న డీసీసీ అధ్యక్షురాలు చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి. సోమాజిగూడలోని ప్రజాభవన్ గెస్ట్ హౌస్‌లో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, ఆధ్వర్యంలో ఏఐసీసీ పిలుపుమేరకు ఈ నెల 26న నెక్లెస్ రోడ్‌లోని ఇందిరా గాంధీ విగ్రహం వద్ద నిర్వహించనున్న సంవిధాన్ రక్షా మార్చ్ కార్యక్రమానికి సంబంధించి సన్నాహక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా సంవిధాన్ రక్షా మార్చ్ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు చేపట్టాల్సిన ఏర్పాట్లు, పార్టీ శ్రేణుల భాగస్వామ్యం, ప్రజలను పెద్ద ఎత్తున సమీకరించే అంశాలపై చర్చించారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ చేసిన

సర్పంచ్ పానుగతు వసంత బాలునాయక్,

క్రైమ్ మిర్రర్, యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో: యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం వెంకంబావి తండా గ్రామంలో మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి సహకారంతో మంజూరైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కు పంపిణీ చేసిన సర్పంచ్ పానుగతు వసంత బాలునాయక్. ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు కరంటోత్ రమేష్ నాయక్ లబ్ధిదారుడు నూనావత్ మొత్యా రూపాయలు 26500/- చెక్కు ను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు పానుగోతు కృష్ణ, వడ్త్యా శంకర్, రమావత్ లాల్సింగ్, కరంటోత్ విజయభాస్కర్, కొర్ర ఘంష, పానుగోతు బాలోజి, కరంటోత్ బాలు, కరంటోత్ దూద, కొర్ర భాస్కర్, కరంటోత్ కేష్య, రమావత్ రాంలాల్ తదితరులు పాల్గొన్నారు.



గోపి నగర్‌లో వీధి దీపాలు లేవు..

చీకట్లో విద్యార్థులు..

మహిళలు....



క్రైమ్ మిర్రర్ శేరిలింగంపల్లి: గోపి నగర్‌లోని ప్రభుత్వ పాఠశాల, బీసీ హాస్టల్ దగ్గర గత కొన్ని రోజులుగా వీధి దీపాలు వెలగట్లేదని స్థానికులు వాపోతున్నారు. సాయంత్రం కాగానే ఆ ప్రాంతం మొత్తం చీకటిమయం అవుతోందని, విద్యార్థులు, మహిళలు భయభయంగా తిరగాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చీకటి కారణంగా ప్రమాదాలు, అసాంఘిక కార్యకలాపాలు పెరిగే ప్రమాదం ఉందని తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. ఈ విషయంపై మున్సిపల్ అధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేసినా స్పందించలేదని కాలనీ వాసులు ఆరోపిస్తున్నారు. కాలిపోయిన లైట్లు మార్చి, కొత్త వీధి దీపాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తున్నారు.

మర్రిగూడ ఎస్సీ కాలనీలో ఆక్రమణల రాజ్యం!

ప్రభుత్వ స్థలాలు కబ్జా.. రోడ్లపై ర్యాంపులు

మురుగునీటితో ప్రజల అవస్థలు..పలుమార్లు ఫిర్యాదు చేసినా ఫలితం శూన్యం



మర్రిగూడ (క్రైమ్ మిర్రర్): మర్రిగూడ మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో ప్రభుత్వ స్థలాల ఆక్రమణలు, రోడ్లపై అక్రమ నిర్మాణాలు, డ్రైనేజీ సమస్యలు కాలనీవాసులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నాయి. ప్రజలకు ఉపయోగపడాల్సిన ప్రభుత్వ స్థలాలు ఆక్రమణలకు గురవుతున్నాయన్న ఆరోపణలు వినిపిస్తున్నా, సంబంధిత అధికారులు ఎందుకు పట్టించుకోవడం లేదన్న ప్రశ్నలు వ్యక్తమవుతున్నాయి. ప్రజలు నిత్యం రాకపోకలు సాగించే బీటీ, సీసీ రోడ్లపై కొందరు ఇళ్ల యజమానులు ర్యాంపులు నిర్మించడంతో, రహదారులు కుంచించుకుపోయి రాకపోకలకు ఆటంకం ఏర్పడుతోంది. ప్రభుత్వ భూములను కాపాడాల్సిన బాధ్యత అధికారులపై లేదా? ఆక్రమణలపై ఫిర్యాదులు అందినా క్షేత్రస్థాయిలో పరిశీలించి చర్యలు తీసుకోలేరా? అన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ఇక రోడ్లపై అక్రమ నిర్మాణాల కారణంగా మురుగునీటి పారుదలకు ఆటంకం ఏర్పడి, కాలనీలో పారిశుద్ధ్య సమస్య తీవ్రమవుతోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ సమస్యలపై గతంలో పలుమార్లు గ్రామపంచాయతీ అధికారులకు ఫిర్యాదులు చేసినప్పటికీ స్పందన లేకపోవడం అధికారుల పనితీరుపై అనుమానాలకు తావిస్తోంది. ప్రజల సమస్యలు పరిష్కరించాల్సిన గ్రామపంచాయతీ అధికారులు ఫిర్యాదులకే పరిమితమవుతున్నారా? ప్రభుత్వ స్థలాల పరిరక్షణ, రహదారులపై అక్రమ నిర్మాణాల తొలగింపు, డ్రైనేజీ నిర్వహణ ఎవరి బాధ్యత? ప్రజలు ఎన్ని మార్లు కార్యాలయాల చుట్టూ తిరగాలి? సమస్యలు పరిష్కరించాల్సిన అధికారులు మౌనం వహిస్తే సామాన్య ప్రజలు ఎవరిని ఆశ్రయించాలి? అన్న ప్రశ్నలు కాలనీవాసుల నుంచి వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి ఎస్సీ కాలనీలో క్షేత్రస్థాయి విచారణ చేపట్టాలని, ప్రభుత్వ స్థలాల హద్దులను నిర్ధారించి ఆక్రమణలు ఉన్నట్లు తేలితే తొలగించాలని, రోడ్లపై ఉన్న అక్రమ ర్యాంపులు, నిర్మాణాలను పరిశీలించి నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. మురుగునీటి పారుదలకు శాశ్వత పరిష్కారం చూపేలా డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ఫిర్యాదులు చేసినా పట్టించుకోని అధికారుల తీరుపై, విచారణ జరిపి బాధ్యతారాహిత్యంగా వ్యవహరించిన వారిపై చర్యలు తీసుకోవాలని మర్రిగూడ ఎస్సీ కాలనీ ప్రజలు జిల్లా కలెక్టర్ ను కోరుతున్నారు.

దండు మల్కాపురంలో యాదవుల సదర్ సంబరాలు

సంప్రదాయబద్ధంగా దున్నరాజులకు పూజలు.. డీజే మోతల నడుమ ఊరేగింపు



క్రైమ్ మిర్రర్, యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో:- చౌటుప్పల్ మండలంలోని దండు మల్కాపురం గ్రామంలో శ్రీ గోపాలకృష్ణ యాదవ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం యాదవుల సదర్ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. తొలుత దున్నరాజులను సుందరంగా అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం డీజే మోతల నడుమ వాటిని ఊరేగింపుగా సభా ప్రాంగణానికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. యాదవులు సంప్రదాయ దుస్తుల్లో వేడుకల్లో పాల్గొని సందడి చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర గొర్రెలు, మేకల అభివృద్ధి సంస్థ వైస్ చైర్మన్ గజ్జి భాస్కర్ యాదవ్, సింగిల్ విండో చైర్మన్ ఈడుదుల మస్తాన్‌బాబు యాదవ్, వార్డు సభ్యులు ఈడుదుల ఇంద్రసేనా యాదవ్, కొత్త ఐలమ్మ లింగస్వామి యాదవ్,యాదవ జేఏసీ వైస్ చైర్మన్ చిలకల శ్రీనివాస్ యాదవ్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గుండెబోయిన అయోధ్య యాదవ్, మండల యాదవ సంఘం అధ్యక్షుడు చినుకుని మల్లేష్ యాదవ్, మున్సిపల్ వార్డు కౌన్సిలర్ పాక చిరంజీవి యాదవ్, గౌరవ అధ్యక్షుడు నల్ల పర్వతాలు యాదవ్, డైరెక్టర్ నల్ల గణేష్ యాదవ్, డివిజన్ అధ్యక్షుడు గుండెబోయిన వెంకటేష్ యాదవ్, సర్పంచులు బక్కతట్ల రాధిక శ్రీశైలం యాదవ్, గుండెబోయిన శిరీష ఇస్తారి యాదవ్, డాక్టర్ గుండబోయిన రమేష్ యాదవ్ పాల్గొన్నారు. గ్రామ యాదవ సంఘం అధ్యక్షుడు చింతల ఎల్లేష్ యాదవ్, ఉపాధ్యక్షుడు ఈడుదుల బాబు యాదవ్, ప్రధాన కార్యదర్శి సాగర్ల వినయ్ యాదవ్, కోశాధికారి ఈడుదుల ఇంద్రసేనా యాదవ్, బోయిని గోపాల్ యాదవ్, ఈడుదుల నరేష్ యాదవ్, గోపనగోని నగేష్ యాదవ్, గొలుసుల శ్రీశైలం యాదవ్, కతరగోని శివ యాదవ్ పాల్గొన్నారు. సదర్ నిర్వహణ అధ్యక్షుడు ఈడుదుల విజయ్‌కుమార్ యాదవ్, ఈడుదుల పరమేశ్, ఈడుదుల గణేష్ యాదవ్, గొలుసుల శ్రీశైలం, ఈడుదుల రాజేష్ యాదవ్, కొత్త మహేష్ యాదవ్, సాగర్ల వినయ్ యాదవ్, పెంబళ్ల రాజు యాదవ్, గోపి వంశీ యాదవ్, బోయిన హరీష్ యాదవ్, ఈడుదుల వేణు యాదవ్, బోయిన సాయి యాదవ్, ఈడుదుల దినేష్ యాదవ్, ఈడుదుల మధు యాదవ్ పాల్గొన్నారు. యాదవ సంఘం సీనియర్ సభ్యులు గోపి లక్ష్మయ్య, ఈడుదుల ఎర్రయ్య, గోపనగోని పర్వతాలు, హరిప్రసాద్, ఆగయ్య, పిల్లి ఎర్రయ్య, నార్లకొండ మాసయ్య, బోయిని లింగస్వామి, మహిళలు, గ్రామస్థులు హాజరయ్యారు.

మత్తు పదార్థాలకు విద్యార్థులు దూరంగా ఉండాలి -- సీఐ మన్మథ కుమార్

మహిళలు, బాలికల భద్రత సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత -- సీడబ్ల్యూసీ వాణి



క్రైమ్ మిర్రర్, యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో:- యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎస్ఎఫ్ఐ నారాయణపురం మండల కమిటీ ఆధ్వర్యంలో, ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి జింకల సాయి అధ్యక్షతన గంజాయి, డ్రగ్స్ మత్తు పదార్థాల ఆడపిల్లలపై జరుగుతున్న అత్యాచారాలు, లైంగిక దాడులపై అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న చౌటుప్పల్ రూరల్ సీఐ మన్మథ కుమార్ మాట్లాడుతూ.. విద్యార్థులు మంచి లక్షణాలను అలవర్చుకోవాలని, గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు. విద్యార్థులు చెడు అలవాట్లకు బానిసలు కాకుండా చదువుపై దృష్టి సారించి ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు.సీడబ్ల్యూసీ వాణి మాట్లాడుతూ.. మహిళలు, బాలికలు మరియు చిన్నారుల భద్రతకు సమాజంలోని ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలని అన్నారు. మహిళలు, బాలికలపై దాడులు, వేధింపులు జరిగినప్పుడు భయపడకుండా వెంటనే స్పందించి సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేయాలని సూచించారు.ఎస్ఎఫ్ఐ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు వేముల నాగరాజు మాట్లాడుతూ.. విద్యా కేంద్రాలు విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేయాల్సిన కేంద్రాలని, అలాంటి విద్యా కేంద్రాల్లో గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలకు తావులేకుండా చూడాలని అన్నారు. విద్యార్థుల జీవితాలను నాశనం చేస్తున్న మత్తు పదార్థాల వినియోగాన్ని అరికట్టేందుకు అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.విద్యార్థుల్ల ఆరోగ్యమే తల్లిదండ్రులకు నిజమైన సంపద, భవిష్యత్తుకు పునాది అని పేర్కొన్నారు ప్రతి విద్యార్థి ఆరోగ్యంగా ఉంటూ చదువుపై దృష్టి సారించాలని, తమ పరిసరాల్లో ఎవరైనా గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాల వినియోగం లేదా విక్రయాలకు పాల్పడుతున్నట్లు తెలిస్తే సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని పిలుపునిచ్చారు.విద్యార్థుల్లో సామాజిక చైతన్యం పెంపొందించి, మత్తు పదార్థాల రహిత విద్యా కేంద్రాలుగా కళాశాలలను తీర్చిదిద్దడంతో పాటు మహిళలు, బాలికల భద్రతపై అవగాహన కల్పించడమే ఈ సెమినార్ ముఖ్య ఉద్దేశమన్నారు ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి తీగుళ్ల శ్రీనివాస్ జిల్లా కమిటీ సభ్యులు అరవింద్,వేణు, తదితర నాయకులు పాల్గొన్నారు

కూకట్‌పల్లి ట్రక్ పార్క్ భూముల వేలానికి వ్యతిరేకంగా దీక్షకు సంఘీభావం...



క్రైమ్ మిర్రర్ కూకట్‌పల్లి: హుడా ట్రక్ పార్క్, హౌసింగ్ బోర్డు భూముల వేలాన్ని వ్యతిరేకిస్తూ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, ఎమ్మెల్సీ నవీన్ కుమార్, సీపీఐ, సీపీఎం, సీపీఐ (ఎంఎల్) నాయకులు చేపట్టిన నిరాహార దీక్ష రెండో రోజుకు చేరుకుంది. రెండో రోజు దీక్షకు ఉమ్మడి మాదాపూర్ డివిజన్ బీఆర్ఎస్ మాజీ అధ్యక్షులు ఈ. శ్రీనివాస్ గౌడ్ సంఘీభావం తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే కృష్ణారావు కి నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింపజేశారు.

ప్రజా సమస్యల పై దృష్టి సారించాలి.

-షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్.



కేశంపేట,క్రైమ్ మిర్రర్): ప్రజాప్రతినిధులు,అధికారులు ప్రజల సమస్యల పై దృష్టి సారించి,గ్రామాల అభివృద్ధికి తోడ్పడాలని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు.సోమవారం మండల కేంద్రంలో మండల పరిషత్ ఆవరణలో సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు.గ్రామాల్లో విద్యుత్ సమస్య తీవ్రంగా ఉందని,వెంటనే సమస్యలు పరిష్కరించాలని సర్పంచ్లు సభ దృష్టికి తీసుకొచ్చారు.కేశంపేట పశు వైద్యాధికారి డిప్టేషన్ పై వెళ్ళారని ఎమ్మెల్యే దృష్టికి సభ్యులు తీసుకురావడంతో వెంటనే సంబంధిత అధికారి డిప్టేషన్ రద్దు చేయాలని ఉన్నతాధికారులకు ఫోన్ చేసి కోరారు.గ్రామాలలోని సర్పంచు లు ఆయా సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్పంచుల అధికారుల సమన్వయంతో గ్రామాల లో సమస్యలు లేకుండా చూసుకోవాలన్నారు.ఏ ఒక్కరికి నష్టం కలగకుండా అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఇందిరమ్మ జీవిత బీమా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుందని సర్పంచులు చొరవ తీసుకొని ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ బీమాను నమోదు చేసుకునే విధంగా కృషి చెయ్యాలన్నారు. ప్రభుత్వం ఇస్తున్నటువంటి సంక్షేమ పథకాలు గ్రామాల్లోకి వెళ్లి ప్రజలకు అవగాహన కల్పించాలని అధికారులు ఆదేశించారు.ఎలినోవా ప్రభావం వ్యవసాయ విద్యుత్ తోపాటు అన్ని రంగాల పైన ఉందని దీనివల్ల అధిక వర్షపాతం లేక నీటి కొరత ఏర్పడే అవకాశాలు ఉన్నాయని నీటి ఎద్దడి లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.సర్పంచులు గ్రామాలలో గ్రామ సభలకు మండల అధికారులకు ఆహ్వానించి గ్రామాల సమస్యలను పరిష్కరించుకోవాలన్నారు. పార్టీలకతీతంగా గ్రామాల అభివృద్ధిని చేసుకొని ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దుకొనే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. సంక్షేమ పథకాలు అమలయితేనే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని ఎమ్మెల్యే తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి రమాదేవి,తహసిల్దార్ రాజేందర్ రెడ్డి,ఇన్చార్జ్ ఎంపీడీవో రవిచంద్రకుమార్ రెడ్డి,పిఏసిఎస్ చైర్మన్ శ్రీధర్ రెడ్డి,ఆయా గ్రామాల సర్పంచులు,ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

గ్రామీణ అభివృద్ధికి పెద్దపీట.. కోదాడ నియోజకవర్గంలో అభివృద్ధి పనుల జోరు!

- రూ.1.14 కోట్లతో మహిళా సమాఖ్య భవనాలు, గ్రామ పంచాయతీ భవనం నిర్మాణాలు.. రూ.11.14 కోట్లతో పెద్ద చెరువు బండ్ అభివృద్ధి పనుల పరిశీలన
- పలు గ్రామాల్లో మహిళా సమాఖ్య భవనాలు, గ్రామ పంచాయతీ భవనం ప్రారంభించిన ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి.. లబ్ధిదారులకు జీవీ=ఖీ చెక్కుల పంపిణీ





కోదాడ నవంబర్ 23 (క్రైమ్ మిర్రర్): కోదాడ: కోదాడ నియోజకవర్గంలో గ్రామీణ మౌలిక వసతుల అభివృద్ధి, మహిళా సంఘాల బలోపేతం, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ఎమ్మెల్యే నలమాద పద్మావతి రెడ్డి పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. కోదాడ, చిలుకూరు, మునగాల, నడిగూడెం మండలాల్లో పర్యటిస్తూ వివిధ అభివృద్ధి పనులను ప్రారంభించడంతో పాటు, ఆర్థిక సహాయం అవసరమైన లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి (జవీ=ఖీ) చెక్కులను పంపిణీ చేశారు.కోదాడ మండలం రెడ్లకుంట, అల్వాలపురం గ్రామాల్లో వీ+చీ=జు+హా నిధులు ఒక్కొక్క గ్రామానికి రూ.10 లక్షల వ్యయంతో నిర్మించిన మహిళా సమాఖ్య భవనాలను ఎమ్మెల్యే ప్రారంభించారు. చిలుకూరు మండలం బేతవోలు గ్రామంలో రూ.20 లక్షల వీ+చీ=జు+హా నిధులతో నిర్మించిన రెండు మహిళా సమాఖ్య భవనాలను ప్రారంభించారు. అదే మండలం పోలేనిగూడెంలో రూ.20 లక్షలతో నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాన్ని ప్రారంభించి గ్రామస్తులకు అందుబాటులోకి తీసుకొచ్చారు.మహిళా సంఘాలకు సొంత భవనాలు అందుబాటులోకి రావడం ద్వారా మహిళలు సమావేశాలు నిర్వహించుకోవడానికి, స్వయం సహాయక సంఘాల కార్యకలాపాలను మరింత సమర్థవంతంగా కొనసాగించడానికి అవకాశం కలగనుంది.మునగాల మండలం బరాఖత్ గూడెంలో, నడిగూడెం మండల కేంద్రంలో ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి ముఖ్యమంత్రి సహాయ నిధి (జవీ=ఖీ) చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఆపద సమయంలో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలకు ప్రభుత్వ సహాయం అండగా నిలుస్తుందని ఈ సందర్భంగా పేర్కొన్నారు.నడిగూడెం మండలం సిరిపురం, కరివిరాల, కేశవాపురం గ్రామాల్లో వీ+చీ=జు+హా నిధులు ఒక్కొక్క గ్రామానికి రూ.10 లక్షల వ్యయంతో నిర్మించిన మహిళా సమాఖ్య భవనాలను ఎమ్మెల్యే ప్రారంభించారు. దీంతో ఆయా గ్రామాల్లో మహిళా సంఘాలకు ప్రత్యేక వసతి సౌకర్యం అందుబాటులోకి వచ్చింది.అనంతరం నడిగూడెం తెలంగాణ మోడల్ స్కూల్ లో కమ్యూనిటీ ఫ్యూర్ ఆర్గనైజేషన్ వారి దాతృత్వంతో ఏర్పాటు చేసిన హా వాటర్ ప్లాంట్ ను ఎమ్మెల్యే ప్రారంభించారు. విద్యార్థులకు స్వచ్ఛమైన తాగునీరు అందించేందుకు ముందుకొచ్చిన సంస్థ ప్రతినిధులను ఈ సందర్భంగా అభినందించారు.

రూ.11.14 కోట్లతో పెద్ద చెరువు బండ్ అభివృద్ధి పనులు

కోదాడ పట్టణ అభివృద్ధిలో భాగంగా ఒఖఖీ×ణజ, అమృత్ 2.0 నిధులు రూ.11.14 కోట్ల అంచనా వ్యయంతో చేపడుతున్న కోదాడ పెద్ద చెరువు బండ్ నిర్మాణ పనులను ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. నిర్మాణ పనుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్నారు. పనులు నాణ్యతా ప్రమాణాలతో, నిర్దేశిత గడువులో పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.మహిళా సమాఖ్య భవనాలు, గ్రామ పంచాయతీ భవనం, పాఠశాలలో హా వాటర్ ప్లాంట్, జవీ=ఖీ చెక్కుల పంపిణీతో పాటు పట్టణంలోని పెద్ద చెరువు అభివృద్ధి పనుల పరిశీలనతో కోదాడ నియోజకవర్గంలో గ్రామీణ, పట్టణ అభివృద్ధికి సంబంధించిన పలు కార్యక్రమాలు కొనసాగుతున్నాయి.



మొరంపల్లి బంజర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలని తనిఖీ చేసిన కలెక్టర్

విద్యార్థులతో నేరుగా మాట్లాడి బోధనా తీరును పరిశీలించిన కలెక్టర్

భద్రాద్రి కొత్తగూడెం నవంబర్ 23 : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం మొరంపల్లి బంజరలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ అంకిత్ సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న బోధనా విధానం, విద్యార్థుల అభ్యసన సామర్థ్యం, డిజిటల్ విద్యా వనరుల వినియోగం, ఉపాధ్యాయుల బోధనా తీరును పరిశీలించారు. తరగతి గదులను సందర్శించిన కలెక్టర్ విద్యార్థులతో నేరుగా మాట్లాడి పాఠ్యాంశాలపై వారి అవగాహనను పరీక్షించారు. విద్యార్థులు చదువుతున్న పాఠ్యాంశాలకు సంబంధించిన ప్రశ్నలు అడుగుతూ, వాటికి సమాధానాలు చెప్పాలని సూచించారు. పదో తరగతి సోషల్ స్టడీస్‌లో గ్లోబలైజేషన్, లిబరలైజేషన్, మల్టీనేషనల్ కంపెనీలు, ఫుడ్ సెక్యూరిటీ వంటి అంశాలపై విద్యార్థులను ప్రశ్నించారు. ఇంగ్లీషులో నిర్వచనాలు చెప్పడంతో పాటు వాటి అర్థాలను తెలుగులో వివరించాలని, నిత్యజీవితంలో కనిపించే ఉదాహరణలతో పాఠ్యాంశాలను అర్థం చేసుకోవాలని సూచించారు. ఉపాధ్యాయులు మైండ్ మ్యాపింగ్ విధానం ద్వారా పాఠ్యాంశాలను బోధించడం, ముఖ్యమైన అంశాలను విద్యార్థులతో సులభంగా గుర్తించి నోట్స్ రాయించడం వంటి బోధనా పద్ధతులను కలెక్టర్ పరిశీలించారు. విద్యార్థులకు ఇంగ్లీషులో ఉన్న ప్రశ్నలను అర్థం చేసుకునేలా అవసరమైన చోట తెలుగులోనూ వివరించాలని, కేవలం నిర్వచనాలు నేర్చుకోవడమే కాకుండా పాఠ్యాంశాలపై పూర్తి అవగాహన కల్పించాలని సూచించారు. రాంపూర్ గ్రామ ఆర్థిక వ్యవస్థకు సంబంధించిన పాఠ్యాంశంపై విద్యార్థులను ప్రశ్నిస్తూ, ఉత్తరప్రదేశ్‌లోని బులంద్‌షహర్ జిల్లాలో ఉన్న రాంపూర్ గ్రామంలోని వ్యవసాయ, వ్యవసాయేతర కార్యకలాపాలు, పంటలు, తలసరి ఆదాయం, విద్య, రవాణా తదితర అంశాలపై వారి అవగాహనను తెలుసుకున్నారు. రాంపూర్ గ్రామంలోని వ్యవసాయ విధానాలను బూర్గంపాడు ప్రాంతంలోని వరి, మిరప, పత్తి, పామాయిల్ పంటలతో పోల్చి వివిధ అంశాలను వివరించారు.అనంతరం ఖాన్ అకాడమీ, ఫిజిక్స్ వాలా వంటి డిజిటల్ అభ్యసన వేదికల వినియోగంపై ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. ఆరు నుంచి పదో తరగతి వరకు ఇంగ్లీష్ మీడియం విద్యార్థులను ఖాన్ అకాడమీలో నమోదు చేసినట్లు ఉపాధ్యాయులు కలెక్టర్‌కు వివరించారు. విద్యార్థులు ప్రతిరోజూ కనీసం 20 నిమిషాల సమయాన్ని కేటాయించి ఖాన్ అకాడమీలోని అభ్యసన లక్ష్యాలు, క్విజ్‌లు పూర్తి చేసేలా ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. పాఠశాలలో ఉన్న ఏడు ల్యాప్‌టాప్‌లు, ఆరు కంప్యూటర్ సిస్టమ్‌ల పనితీరుపై ఆరా తీశారు. పాత కంప్యూటర్లను అవసరానికి అనుగుణంగా అప్‌డేట్ చేసుకోవాలని సూచించారు. డిజిటల్ వనరులను కేవలం అందుబాటులో ఉంచడమే కాకుండా విద్యార్థుల అభ్యసనానికి ఉపయోగపడేలా ప్రతిరోజూ వినియోగించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ తనిఖీలో బూర్గంపహాడ్ డిప్యూటీ తాసిల్దార్ ధనియాల వెంకటేశ్వర్లు, ఎంఈఓ ఏదు సింహరాజు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.